వసతుల కల్పనకు ప్రాధాన్యం

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- 22 గ్రామాల్లో పర్యటన
- 19 గ్రామాల ప్రజలకు శుద్ధజలం ఇచ్చేందుకు ఆర్వో ప్లాంట్లు
- సచివాలయ, అంగన్‌వాడీ, వెల్‌నెస్ సెంటర్ల భవనాలు ప్రారంభం



ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి

సదుం: సంక్షేమంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కూడా తాము ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పథంలోకి నియోజకవర్గాన్ని తీసుకెళ్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. మొత్తం 22 గ్రామాల్లో ఆయన పర్యటన కొనసాగింది.

ఎక్కడెక్కడ ఏం ప్రారంభించారంటే..

19 గ్రామాల్లో ప్రజలకు శుద్ధజలాన్ని ఇవ్వడానికి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లను, ఎర్రాతివారిపల్లె, మొరవపల్లె, పొట్టింవారిపల్లె, రెడ్డివారిపల్లెలో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్లను, ఎర్రాతివారిపల్లె, మొరవపల్లె, దొడ్డివారిపల్లెలో రైతు భరోసా కేంద్రాలను, జోగివారిపల్లె, గొంగివారిపల్లె, రెడ్డివారిపల్లెలో నూతన సచివాలయ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. అలాగే గొంగివారిపల్లె, గుట్టమీద గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. రెడ్డివారిపల్లెలో పది మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి మండలంలోనూ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఆర్వో ప్లాంట్లతో ప్రజలకు మినరల్ వాటర్ అందుతుందన్నారు. వెల్‌నెస్ సెంటర్లతో ప్రజల ముంగిటకే వైద్యసేవలు అందిస్తూ వైద్యులు మన్ననలు పొందాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలు మరింత విస్తృతంగా సేవలు అందివ్వాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతి, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీలు అమరావతి, ధనుంజయరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, బోయకొండ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, బాబురెడ్డి, వెంకటరెడ్డి, ఇమ్రాన్, పుట్రాజు, నారాయణరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్న సీఎం కావాల్సిందే



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్సీ భరత్

కుప్పం రూరల్: రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలన్నా, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ సకాలంలో అందాలన్నా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మంగళవారం సామగుట్టపల్లె సచివాలయ ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అప్పులను ఓ వైపు తీరుస్తూ, అభివృద్ధి, సంక్షేమాలను కొనసాగిస్తున్నారన్నారు. సామగుట్టపల్లె సచివాలయ పరిధిలో నాలుగేళ్ల కాలంలో రూ.30.36 కోట్లను డీబీటీ, నాన్ డీబీటీ కింద ప్రజలకు అందజేశామన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, కుప్పం రూపురేఖలు మారాలంటే భరత్‌ను కుప్పం నుంచి గెలిపించి మంత్రి చేసుకోవాలని కోరారు. అంతకు ముందు సచివాలయంలో అభివృద్ధికి సంబంధించి వివరాల బోర్డును ఆవిష్కరించారు. కౌన్సిలర్లు మునిరాజు, జగన్, హఫీజ్, రంగయ్య, సోము, సురేష్, గణపతి, మోహన్‌రామ్, కుమరేష్, నాయకులు పాల్గొన్నారు.

ముద్దనపల్లెలో..

రామకుప్పం: ముద్దనపల్లెలో మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ భరత్ నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయంలో ముఖాముఖి నిర్వహించారు. గ్రామంలో పర్యటించారు. పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి,పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ సికిందర్, కుమార్, దినేష్, సుధాకర్, లోకేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పనిచేసిన అంగన్‌వాడీ కేంద్రాలు



రొంపిచెర్లలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

రొంపిచెర్ల: మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలు మంగళవారం యథావిధిగా పనిచేశాయి. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ యూనియన్ ఈ నెల 12 నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి. అయితే మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బంద్ చేసేందుకు సముఖత వ్యక్తం చేయలేదు. దీంతో మొత్తం 38 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేశాయని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష తెలిపారు.

వాహనాల తనిఖీ

రొంపిచెర్ల: వాహనదారులు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలని ఎస్‌ఐ కృష్ణయ్య అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో వాహనాలను తనిఖీ చేసి మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా తప్పదని, అలాగే మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల మీద కేసులు పెడతామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలన్నారు. ఆటోలలో ప్రయాణించే వారిలో ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కోగిలేరు చెక్ పోస్ట్ వద్ద...

పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు చెక్ పోస్టు వద్ద ఏఎస్‌ఐ చంద్రబాబు మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలను వివరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలన్నారు. తనిఖీలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథ్, కానిస్టేబుళ్లు మల్లికార్జున, శ్రీనివాసులు, జయచంద్ర, వేణు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



మొక్కలు నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పులిచెర్ల(కల్లూరు): మొక్కలను విరివిగానాటి పచ్చదనం పెంపుతోపాటు పర్యావరణాన్ని పరిరక్షిద్దామని లయన్స్‌క్లబ్ జిల్లా క్రీడావిభాగం అధ్యక్షుడు లయన్ మహమ్మదాలీ పిలుపునిచ్చారు. కల్లూరు, సదుం లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం వీఆర్‌ఆర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. లయన్స్ జోన్ చైర్మన్ మనోజ్ కుమార్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సురేష్‌బాబు, లయన్ జయకుమార్‌రెడ్డి, సభ్యులు డీఎస్ రాజారెడ్డి, నాగరాజ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

గుడుపల్లె: మండలంలోని గోకర్లపల్లె, చిన్నశెట్టిపల్లె గ్రామాలలోని రైతులు క్రిష్టప్ప, స్పందన ప్రకృతి వ్యవసాయ విధానాల్లో పండించిన పంటలను మంగళవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు కర్నాటి ప్రభాకర్ పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగం పెరిగితే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. పైగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. రైతులు అన్ని పంటలను ఏడాది పొడవునా పండించేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో క్షేత్ర స్థాయి సిబ్బంది మునిక్రిష్ణ, శ్రీదేవి, రంగప్ప పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తం

పలమనేరు: మలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రాజీవ్ నగర్ కాలనీలో మలేరియా అనుమానిత కేసులను మంగళవారం ఆయన సందర్శించి వారితో మాట్లాడారు. మలేరియా బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు ఇళ్లముందు నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాత్రిపూట దోమతెరలను వాడాలన్నారు. ఈ సీజన్‌లో సీజనల్ జ్వరాలు ఎక్కువగా ఉండడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ రోగులనుంచి రక్తన మూనాలు సేకరించి ల్యాబ్‌లో టెస్టులు చేయించాలన్నారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి జయశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

తపాల ఉద్యోగుల సమ్మె

చౌడేపల్లె: గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పుంగనూరు డివిజన్ తపాలా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం తపాలా ఉద్యోగులు పీజేసీఏ యూనియన్ పిలుపు మేరకు సమ్మె చేశారు. ఆయన మాట్లాడుతూ, కమలేష్ చంద్ర కమిటీ సిఫారసుల మేరకు ఎనిమిది గంటలు పని, పెన్షన్‌తో సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని కోరారు. మెడికల్ అలవెన్స్‌తోపాటు 180 రోజులు పెయిడ్ లీవులు ఇవ్వాలన్నారు. సిబ్బంది కృష్ణమూర్తి, హయ్యాఖాన్, నరసింహులు, శివ, సుబ్రమణ్యం, జనార్ధన్, రామిరెడ్డి, సుమలత, నాగతేజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

కుప్పం: నియోజకవర్గంలోని వన్నె కుల క్షత్రియ సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు జలప్ప కొటాల వద్ద ఉన్న రైస్‌మిల్‌లో నిర్వహించనున్నట్టు ఆ సంఘ అధ్యక్షులు వేణుగోపాల్ గౌండర్ తెలిపారు.ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం తదితరులు పాల్గొంటారు.

దైవభక్తి..ఒక చోదక శక్తి



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న పీసీసీఎఫ్ మధుసూదనరెడ్డి, సీసీఎఫ్ నాగేశ్వరరావు తదితరులు

- వనభోజన సమారాధనతో మంచి ఆరోగ్యం
- అటవీశాఖ పీసీసీఎఫ్ మధుసూదనరెడ్డి
- ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు

చౌడేపల్లె: ప్రశాంతత, ఆధ్యాత్మికత, ఆరోగ్యవంతమైన జీవితానికి దైవభక్తి ఎప్పుడూ ఒక చోదకశక్తిగా నడిపిస్తుందని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్) వై.మధుసూదనరెడ్డి అన్నారు. కార్తీక మాసం చివరి రోజైన మంగళవారం కార్తీక వన భోజనం కార్యక్రమాన్ని బోయకొండ గంగాపురంలో అటవీశాఖ నిర్వహించింది. ముఖ్యఅతిథిగా హాజరైన పీసీసీఎఫ్‌కు అటవీశాఖ అధికారులు గౌరవ వందనం చేశారు. బోయకొండ గంగాపురంలోని అటవీ శాఖ స్థలంలో దేవతా వృక్షాలను నాటారు. ఉసిరి చెట్టుకు పూజలు చేసి, దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ కార్తీక మాసంలో ఉసిరి చెట్టు వద్ద వనభోజన సమారాధన చేయడం ఆరోగ్యానికి మంచిదని ఆయన అన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతంలో వెయ్యి మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీసీఎఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్‌ఓలు చైతన్యకుమార్‌రెడ్డి, సోముశేఖర్, ఎఫ్‌ఆర్‌ఓ బాలకృష్ణారెడ్డి, ఎఫ్‌ఎస్‌ఓ రాకేష్, సురేంద్ర, ధనుంజయ, ఎఫ్‌బీఓ యువరాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.



పీసీసీఎఫ్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న ఎంఆర్‌సీ రెడ్డి

పీసీసీఎఫ్‌ను సన్మానించిన ఎంఆర్‌సీ రెడ్డి

పీసీసీఎఫ్ వై. మధుసూధనరెడ్డిను మంగళవారం వైఎస్సార్ సీపీ కళ్యాణదుర్గం నియోజక వర్గ పార్టీ పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బోయకొండ గంగాపురంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వన మహోత్సవంలో పాల్గొన్న పీసీసీఎఫ్ శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఈవీఎంలపై అవగాహన



ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మురళి

రామకుప్పం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడంపై మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఓటర్లకు తహసీల్దార్ మురళి అవగాహన కల్పించారు. వీవీ ప్యాట్,ఈవీఎం మెషిన్లనును ఉపయోగించి ఓటరు ఎలా ఓటు వేయాలో ప్రదర్శన పూర్వకంగా చూపారు. మాక్ ఓటింగ్ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో ఈవీఎం మెషిన్లపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా క్లెయిమ్‌లను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నూతన ఓటర్లు ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, బీఎల్‌ఏలు, ప్రజలు పాల్గొన్నారు.

న్యాయవాదుల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న న్యాయవాదులు

పుంగనూరు: నూతన భూ టైటిల్ చట్టం 27ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణ న్యాయవాదులు మంగళవారం పుంగనూరులో ర్యాలీ చేశారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు గల్లాశివశంకర్‌నాయుడు, న్యాయవాదులు మాట్లాడారు. చట్టంతో ప్రజలు నష్టపోతారని, టైటిల్ చట్టం మార్పుతో కోర్టులు మూసివేయాల్సిన పరిస్థితి కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటముని యాదవ్, బాలాజికుమార్, వీరమోహన్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఆనందకుమార్, కెఎస్.నాగరాజు, వెంకట్రమణ, రమేష్‌బాబు, రవీంద్రనాథ్, శ్రీనివాసులు, మున్ని, గాయత్రి పాల్గొన్నారు.

నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: దివంగత మాజీ ఎంపీపీ శాంతకుమారి వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం ఆమె చిత్రపటానికి ఎమ్మెల్సీ భరత్ పూలమాల వేసి నివాళులర్పించారు. శాంత కుమారి కుటుంబం వైఎస్సార్ సీపీకి చేసిన సేవలు మరవలేనివని ఆయన అన్నారు.. నివాళులర్పించిన వారిలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడు, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి ఉన్నారు.

ఆర్థిక సాయం

మండలంలోని పంద్యాలమడుగు పంచాయతీ కవ్వంపల్లెకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గురివిరెడ్డి(80) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తక్షణసాయంగా మృతుడి కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు మోహన్‌రెడ్డి, బావాజీనాయక్, ఆనందరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

భరత్‌కు ఒక్క చాన్స్ ఇవ్వరూ!



చీరలు అందజేస్తున్న దుర్గ

కుప్పం: కుప్పం ప్రజలకు సేవా చేయాలనే కృత నిశ్చయంతో పనిచేస్తున్న ఎమ్మెల్సీ భరత్‌కు చాన్స్ ఇవ్వాలని మహిళలకు భరత్ సతీమణి దుర్గ కోరారు. మంగళవారం మున్సిపాలిటీ 11వ వార్డు దళవాయి కొత్తపల్లెలో ఆమె పర్యటించారు. మహిళలకు చీర, పసుపు, కుంకుమను సారెగా అందజేసి మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో ఆయనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'భరత్ భార్యగా, మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చాను.. ఒక్క చాన్స్ ఇవ్వండి...భరత్ తానేమిటో నిరూపించుకుంటారు' అని అభ్యర్థించారు. నాయకులు ప్రభాకర్, టీకే చంద్ర పాల్గొన్నారు.

కాయలకు కవర్లు కడితే నాణ్యమైన దిగుబడి



మాట్లాడుతున్న జిల్లా ఉద్యాన అధికారి

పలమనేరు: మామిడి పూత, పిందె దశలో రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మామిడి రైతులకు మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మామిడిలో పూత ఒకేసారి రావడానికి పొటాషియం నైట్రేట్ లీటర్ నీటికి పది గ్రాములు, ఆర్కా మ్యాంగో ఐదు గ్రాములను చెట్లకు పిచికారీ చేయాలన్నారు. కాయలు నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లను వాటికి కడితే నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ సందీప్ నాయక్, స్థానిక ఏడీ అన్నపూర్ణదేవి, హెచ్‌ఓలు లక్ష్మీప్రసూన, వరప్రసాద్, పలమనేరు, పుంగనూరు, కుప్పం ఆర్‌బీకే సిబ్బంది, మామిడి రైతులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' క్రీడా సామగ్రి పంపిణీ



రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీల్లో పాల్గొనే జట్లకు అవసరమైన క్రీడాసామగ్రి మండల పరిషత్ కార్యాలయానికి చేరింది. మంగళవారం మండలంలోని సచివాలయాల కార్యదర్శులకు ఈ సామగ్రిని అందజేశారు. క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ కిట్లను పంపిణీ చేసి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఆడుదాం ఆంధ్ర పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు తజ్‌ముల్ పాషా, సంతోష్, చంద్రశేఖర్ రెడ్డి, చిన్నరాజునాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొన్న బస్సు

పలమనేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద మెయిన్‌రోడ్డుపై బెంగళూరుకు వెళుతున్న కర్నాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న కరెంట్ స్తంభాన్ని మంగళవారం వేకువజామున ఢీకొంది. అయితే ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులోని ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి.

సమస్యలను పరిష్కరించాలని..

పలమనేరు: అంగన్‌వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేశారు. నేతలు గిరిధర్‌గుప్త, శాంతి, వెంకటరత్న, సరస్వతి మాట్లాడారు. గతంలో తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



పుంగనూరు : బుక్‌లెట్లను విడుదల చేస్తున్న చైర్మన్ అలీమ్‌బాషా

పుంగనూరు: వచ్చే ఏడాది నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రెండవసారి ఎన్నుకోవాలని, ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా కోరారు. మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బీడీ కాలనీలో నిర్వహించారు. 12వ సచివాలయంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లతో ఇంటింటా ప్రచారం చేశారు. వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, కౌన్సిలర్ భారతి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఖాన్, సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి పాల్గొన్నారు.

మేలుమాయిలో..

గంగవరం: మండలంలోని మేలుమాయి గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేసి సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధి వివరాల బోర్డును గ్రామ సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ ఒక్క సచివాలయ పరిధిలోనే సంక్షేమం, అభివృద్ధి కోసం దాదాపు రూ. 30 కోట్లను వ్యయం చేశారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు శ్రీరాములురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వినోద్‌రెడ్డి, సర్పంచ్ చందన, ఎంపీటీసీ శ్రీధర్, పంచాయతీ నాయకులు రాఘవ, బాలక్రిష్ణ, రవి, సుబ్రమణ్యం, ప్రజలు పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: పట్టణంలోని కొత్తపేట బజారువీధి, మారెమ్మగుడి ప్రాంతాల్లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్ రెడ్డి నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి కరపత్ర ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు కలిగిన లబ్ధిని వివరించారు. నాయకులు జగ్గా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

చప్పిడిపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని చప్పిడిపల్లె సచివాలయంలో మంగళవారం 'వె నీడ్స్ ఏపీ జగన్' కార్యక్రమాన్ని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సచివాలయ పరిధిలో వివిధ పథకాల రూపేణా ప్రజలు సుమారు రూ.20 కోట్ల లబ్ధి పొందారని వివరిస్తూ సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు ఆర్. కేశవులు, పార్టీ మండల కన్వీనర్ కార్తీక్, సర్పంచులు బాలక్రిష్ణగౌడు, విజయమ్మ, ఎంపీటీసీ సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు జయకుమార్‌రెడ్డి, శ్యామప్ప, రామ్‌రాజ్, మాదవరెడ్డి, గజేంద్రరెడ్డి, మోహన్, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పాముగానిపల్లె పంచాయతీలో..

వి.కోట: మండలంలోని పాముగానిపల్లె పంచాయతీలో మంగళవారం వై ఏపీ నీడ్స్ కార్యక్రమాన్ని ఎంపీపీ యువరాజు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ప్రభుత్వం 21,23,48,309 రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. 20 ఏళ్లుగా మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. ప్రజలు దీనిని చూసి మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాలగురునాథ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్, సింగిల్‌విండో చైర్మన్ గోపిరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, మురళి, షామీర్, సర్పంచ్ సుబ్బారెడ్డి, వైస్ సర్పంచ్ నారాయణరెడ్డి, వార్డు మెంబర్లు ,సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.





గంగవరం : సంక్షేమం, అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు,హాజరైన ప్రజలు



బైరెడ్డిపల్లె: చప్పిడిపల్లె సచివాలయంలో..



పలమనేరు : మారెమ్మగుడి వీధిలో..



వి.కోట : మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు

రూ.97లక్షలతో అభివృద్ధి పనులు

- రూ.50లక్షలతో సీసీరోడ్లు, డ్రైన్లకు భూమిపూజ

పలమనేరు: మున్సిపాలిటీ 20, 21వ వార్డుల్లో రూ.97లక్షలతో పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు ఆ వార్డు కౌన్సిలర్, రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యదర్శి మురళీకృష్ణ తెలిపారు. దండపల్లె రోడ్డులో ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆదేశాల మేరకు గడప గడపకు మనప్రభుత్వం నిధులు రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి మంగళవారం ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ రెండు వార్డులలో ఎంపీ రెడ్డెప్ప నిధుల ద్వారా రూ.25లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, గుండుబావి వద్ద ప్రజల సౌకర్యార్థం రూ.5లక్షలతో వాటర్‌ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే గుండుబావి ఉద్యానవనానికి మున్సిపల్ సాధారణ నిధులు రూ.10లక్షలతో కాంపౌండ్ వాల్‌ను నిర్మించనున్నట్టు పేర్కొన్నారు. రూ.7లక్షల ఎస్ఎఫ్‌సీ నిధులతో మదనపల్లె రోడ్డులోని రఘువీరారెడ్డి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్పలకు తాము రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించరూ!

పలమనేరు: సచివాలయ ఎనర్జీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నియోజకవర్గ ఎనర్జీ సిబ్బంది మంగళవారం స్థానిక ట్రాన్స్‌కో ఏడీ చిన్నబ్బకు వినతిపత్రం ఇచ్చారు. ఆ సంఘ నాయకులు ఓబులేసు, మల్లికార్జునరెడ్డి, మంజునాథ్, సుధీర్ మాట్లాడారు. తమకు 010 ట్రెజరీ ద్వారానే జీతాలను చెల్లించాలని, తమను ఉద్యోగులుగా గుర్తించాలని, సచివాలయ ఉద్యోగులులాగే తమకు సెలవులు మంజూరు చేయాలనే విజ్ఞప్తి చేశారు. వారి వినతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏడీ వారికి హామీ ఇచ్చారు.